మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి

# మెగా కృష్ణారెడ్డి సంస్థలను సీజ్ చేయాలి

- హామీల అమలులో ప్రభుత్వం విఫలం .. - హామీల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలి - మాజీ మంత్రి డాక్టర్ నాగం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు 13 ప్రభాతవార్త:** ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో రూ.5 వేల కోట్లకు పైగా అవినీతికి పాల్పడిన మెగా కృష్ణారెడ్డి సంస్థను సీజ్ చేయాల్సిన ప్రభుత్వం నారాయణపేట, మక్తల్ ప్రాజెక్టును కట్టబెట్టడం దారుణమని కాగ్ నివేధికపై గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మరియు స్పీకర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని మాజీమంత్రి నాగంజనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి ప్రజల సొమ్మును కాపాడేందుకు పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కక్ష్య సాధింపు చర్యలు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను గుర్తించడంలో వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. డిసెంబర్ 7న ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమపథకాలపై మరియు నిధుల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో అవినీతిని అరికడితే అమెరికా కన్నా అభివృద్ధిలో మనం ముందు ఉంటామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి బాలా గౌడ్ లక్ష్మయ్య అర్జునయ్య సత్యం అహ్మద్ వెంకటస్వామి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆ ట్రాక్టర్ ఎక్కడ..?

- సమాఖ్య తీర్మానం ఉట్టిదేన...?
- సర్వీస్ చార్జీల లెక్క మాయమా...! నాయకుల పంతమే రణమా...!





మండల మహిళా సమాఖ్య భవన్

**వంగూరు, నవంబరు 13 ప్రభాతవార్త:** మండల మహిళ సంఘం అంటేనే మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించి ఉపాధి కల్పించేందుకు రుణాలను మంజూరు చేసి మహిళల జీవనోపాధికి దోహదపడుతుందనే లక్ష్యంతో ఆ నాటి ప్రభుత్వం మహిళ సమాఖ్యను ప్రారంభించారు. మహిళ సంఘాల ద్వారా మంజూరయ్యే రుణాలతో వ్యక్తిగత వ్యాపారాలు చేసుకొని అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. గత రెండు సంవత్సరాల క్రితం వంగూరు మండల మహిళ సమాఖ్యకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ మంజూరు అయ్యింది. కానీ ఆ ట్రాక్టర్ ఎక్కడ ఉంది, ఎవరితో ఉందనే విషయం మహిళ సంఘాల సభ్యులకు కానీ, అధ్యక్షురాలికి కానీ తెలువక పోవడం విశేషంగా మారింది. రైతులు తమ వ్యవసాయ పొలంలో పంట సాగు చేసుకోవడానికి, చదును చేసుకోవడానికి ట్రాక్టర్‌ను సబ్సిడీ ద్వారా మంజూరు చేసి మహిళ సంఘాల ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో ట్రాక్టర్‌ను పెట్టి మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రైతు పొలాలలో పనులు నిర్వహించడానికి వీలు కల్పించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. కానీ ప్రభుత్వ నిబంధనలను దాటివేసి కొందరు అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడంతో రైతులకు ఆ ట్రాక్టర్ మనకోసమే ప్రభుత్వం కల్పించిందన్న విషయం తెలువకుండా పోయింది. అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఒక వ్యక్తికి లీజుకు ఇచ్చి నెలకు కొన్ని డబ్బులను తీసుకొని జమచేస్తున్నామని చెప్పడం వరకు జరుగుతుందే తప్ప రైతులకు మాత్రం అన్యాయం చేసి అధికారులు లాభాల బాటలో నడుస్తున్నారు. మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో విధులు నిర్వహించడానికి అధికారుల ఉత్తర్వుల జారీతో పాటు మహిళ సంఘం అధ్యక్షురాలు అధ్యక్షతన నిర్వహించే ఈసీ సమావేశంలో చేసిన తీర్మానం ప్రకారం ఎవరిని విధులలో కొనసాగించాలనే నిర్ణయం తీసుకుంటారు. కానీ అధికారుల అత్యుత్సాహం వల్ల ఆ తీర్మానంకు విలువలేకుండా పోయింది. రెండు నెలలుగా ఈసీ సమావేశంలో తీర్మానం - మిగతా4లో..

# క్రిమినల్ మైండ్ రాజకీయాలు

- గత పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ..
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్త:** కల్వకుంట్ల కుటుంబ సభ్యులు క్రిమినల్ మైండ్‌తో రాజకీయాలు చేస్తారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు బరితెగించిన అధికార పక్షాన్ని చూశామని, నిరసనలు చేస్తే అరెస్టులు, హౌస్ అరెస్టులు చేసేదని, నాడు ఒక అప్రకటిత ఎమర్జెన్సీగా ఉండేదని ఇప్పుడు అవే మూకలు బరితెగించిన ప్రతిపక్షాన్ని చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ అరెస్టు అవుతానో అని డిల్లీ పెద్దలతో బేరసారాలకు కేటీఆర్ వెళ్ళాడని ఆరోపించారు. ఖలిస్తాన్ ఉగ్రవాదులతో దేశానికి ఎంతటి ప్రమాదము ఉందో, కల్వకుంట్ల కుటుంబం తో కూడా తెలంగాణ కు అంతే ప్రమాదం ఉందన్నారు. ఫార్మసిటీ కోసం మీ హాయంలో 12వేల ఎకరాలను సేకరించారని, అప్పుడు మీకు కాంగ్రెస్ బీజేపీ సహకరించాయని గుర్తు చేశారు. కానీ అధికారుల మీద ఎవరూ దాడి చేయలేదని స్పష్టం చేశారు. కుట్రపూరితంగా కలెక్టర్ మీద హత్యాయత్నం జరిగిందని, ఈ కుట్రకు ప్రధాన సూత్రధారి కేటీఆర్ అని తేలిందని ఆయన ఆరోపించారు. భూసేకరణ ఇంకా పూర్తి కాలేదని, అప్పుడే సీఎం కుటుంబ సభ్యుల మీద ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఆదరిస్తే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటదని కేటీఆర్ తెలుసుకోవాలని. ఇప్పుడే నీ రాజకీయ జీవితం అయిపోలేదని హితవుపలికారు. తెలంగాణ రాజకీయాల నుంచి భవిష్యత్‌లో కల్వకుంట్ల కుటుంబం కనుమరుగు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. వచ్చే పదేళ్ల తర్వాత మరో ప్రతిపక్ష పార్టీ అధికారం లోకి రావచ్చు. కానీ పార్టీ మాత్రం ఎప్పటికీ అధికారంలోకి రాదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. యశోద హాస్పిటల్ తో మీకున్న బంధం ఎవరికి తెలియదని సూటిగా కేటిఆర్‌ను ప్రశ్నించారు ఎమ్మెల్యే. అర్బన్ మినిస్ట్రీగా ఉన్నప్పుడు ఏ ఫైల్స్ చకచక కదిలించారో తెలియదా అని ప్రశ్నించారు. ప్రజలు మెచ్చిన రీతిలో ప్రతిపక్ష పాత్ర పోషించాలనే ఇంకిత జ్ఞానం కూడా కేటీఆర్ కు లేదని, అధికారుల మీద దాడి చేయించే నీచ రాజకీయాలు చేయాలని కేటీఆర్ చూస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టడమే కేటీఆర్, నరేందర్ రెడ్డి పని అని, వారి కుట్రలను బయటపెడతామని, నరేందర్ రెడ్డి వెనుక ఎవరున్నారో కూడా తేలుస్తాం అని, ఆయన హెచ్చరించారు. కొడంగల్ లాంటి వెనకబడిన ప్రాంతానికి పరిశ్రమలు తీసుకురావడం తప్పా అని ప్రశ్నించారు. కొడంగల్ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించవద్దా?? అని ప్రశ్నించారు.

# ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్

- సర్వేకు వెళ్లే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




ఇంటి యజమాని కృష్ణయ్యతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త:** కొల్లాపూర్ పట్టణంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టరు బాదావత్ సంతోష్ పరిశీలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణం వార్డ్ నెంబర్ 19లోని మరాఠీ కృష్ణయ్య ఇంటి దగ్గర జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను, ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. ఇంటి యజమానులు సహకరిస్తున్నారా అని ఏన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వేకు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలియ జేశారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగాకలెక్టరు మాట్లాడుతూ సర్వేను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేధికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్‌ను ఉపయోగించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఏ చిన్న తప్పిదానికి సైతం - మిగతా4లో..

# 7 పేజీలు.. 56 ప్రశ్నలు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారం



తెలంగాణ ప్రభుత్వం
సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే
(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)
కుటుంబ వివరాల షెడ్యూల్

ఎన్యుమరేషన్ బ్లాకు నంబరు
జిల్లా కోడ్ | మండలం కోడ్ | ఇ.బి నంబరు

కుటుంబ క్రమ సంఖ్య

జిల్లా పేరు: | కోడ్:
మండలం పేరు: | కోడ్:
గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ పేరు: | కోడ్:
ఆవాసం (Habitation) పేరు: | కోడ్:
వార్డ్ నంబర్/కోడ్ | ఇంటి నెం: | వీధి:

- సమగ్రంగా కుటుంబ సర్వే
- ఒక్క ఇంటికి అరగంట సమయం
- పూర్తి వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్న ప్రజలు
- పథకాలు అందవేమో అని అనుమానం
- సర్వేలో ఎన్యుమరేటర్ల ఇబ్బందుల
- చేసేదేమి లేక నమోదు చేస్తున్న వైనం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్తః** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వేకొంత గందరగోళంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. మొదలు ఇంటింటికీ స్టిక్కరింగ్ చేసిన ఎన్యుమరేటర్లు సర్వే సిబ్బంది గత మూడు రోజుల నుంచి సర్వేను కొనసాగిస్తున్నారు. మొత్తంగా 7పేజీలతో కూడిన 56ప్రశ్నల పూర్తి వివరాలతో కూడిన ఫారం ఉండడంతో సర్వేలో ఒక రోజు గరిష్ఠంగా 10కుటుంబాలకు మించి వివరాలు నమోదు చేయడం సాధ్యపడడంలేదని ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 7500కుపైగా ఎన్యుమరేటర్లు సర్వేలో పాల్గొంటున్నారు. వార్త క్షేత్ర స్థాయి పరిశీలనలో తేలిన వివరాలతో ప్రత్యేక కథనం.



మహబూబ్‌గర్‌లో సర్వే పరిశీలిస్తున్న కలెక్టర్

**వివరాలు చెప్పడానికి నిరాకరణ**

సమగ్ర కుటుంబ సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు ఉన్నాయి. అందుకే చాలా వరకు ప్రజలు పూర్తి వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్నట్లు తెలుస్తున్నది. సర్వే ఫారంలో భూమి వివరాలు ఉండడంతో కొంత మంది చెప్పడానికి నిరాకరిస్తున్నట్లు ఎన్యుమరేటర్లు పేర్కొంటున్నారు. భూమి ఎక్కువగా ఉందని చెబితే రైతు భరోసా పోతుందేమోనన్న అనుమానం, అపోహతో వివరాలు చెప్పడానికి జంకుతున్నట్లు చెబుతున్నారు. సర్వేలో సేకరిస్తున్న వివరాలతో తమకు అందే ఫలాలు అందకుండా పోతాయోమేనన్న భయం ఉన్నది. కొన్ని కుటుంబాలు హైదరాబాద్ లాంటి ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నా గ్రామంలోనే ఉంటున్నట్లు వివరాలు నమోదు చేయిస్తున్నారు. కొందరికీ ఇతర పట్టణాలు, నగరాల్లో సొంతం ఇల్లు, ఇంటి స్థలాలు ఉన్నా కూడా వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్నట్లు తెలుస్తున్నది.

**జిల్లాల వారీగా సర్వే వివరాలు..**

| జిల్లా | కుటుంబాలు | ఎన్యుమరేటర్లు |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 2,62,582 | 1,880 |
| నాగర్‌కర్నూల్ | 2,20,673 | 1,979 |
| నారాయణపేట | 1,55,999 | 1,201 |
| వనపర్తి | 1,70,000 | 1,392 |
| జోగులాంబ | 1,58,614 | 1,117 |
| మొత్తం | 9,67,871 | 7,569 |

**కుటుంబాలుగా విడదీసి..**

గ్రామీణ స్థాయిలో చాలా వరకు ఉమ్మడి కుటుంబంగా ఉన్నా కూడా పెళ్లైనా వారిని మరో కుటుంబంగా చూపే ప్రయత్నం చేస్తున్నారు. పాత రేషన్ కార్డులో ఉన్నా కూడా లేదు అని చెబుతూ భార్య,భర్త తల్లితండ్రి వద్దేఉన్నా వేరే కుటుంబంగా వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అందరూ ఒకే ఇంట్లో ఉంటున్నా వేర్వేరుగా వివరాలు నమోదు చేయిస్తున్నారు. వాహనాల వివరాలు సైతం దాచి సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తున్నది.

**మళ్లీ సర్వే ఎందుకు..?**

అంతటా ఇదే ప్రశ్న..మళ్లీ సర్వే ఎందుకు అని. దాదాపు ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు ఇదే ప్రశ్న అడుగుతున్నారని ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. గతంలో సర్వే నిర్వహించారు కదా..అన్ని వివరాలు నమోదు చేశాం. ప్రభుత్వం వద్దే ఉన్నాయి..మళ్లీ సర్వే ఎందుకు నిర్వహిస్తున్నారనే ప్రశ్న జనాల మెదడులో మెదులుతున్న ప్రశ్నం. కులసర్వే అయితే ఇన్నీ ప్రశ్నలు ఎందుకంటూ ప్రశ్నిస్తున్నారు.

**సర్కారు క్లారిటీ..**

సర్వే విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. సర్వే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఎలాంటి పథకాలకు కోత విధించమని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇటీవల నిర్వహించిన కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోనూ భట్టి విక్రమార్క ఇదే విషయంపై మాట్లాడారు. అయితే సమగ్ర కుటుంబ సర్వేపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, సందేహాలను తొలగించే ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు.



తాడూరు మండలం యత్మతాపూర్‌లో సర్వే పూర్తయినట్లు స్టిక్కర్‌పై నమోదు చేస్తున్న ఎన్యుమరేటర్

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

**పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



వచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :** వరి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లాలోని మద్దూర్ మండలం పల్లె గడ్డ తండా, దోరేపల్లి తండాలలో ఐకెపి ఆధ్వర్యంలో గ్రామసమైక్య సహకార సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో రోజుకు ఎన్ని క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని మహిళా సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ పంట దిగుబడిపై మాట్లాడారు. కేంద్రాల ఆవరణలో ఆరబెట్టిన రైతుల ధాన్యం కుప్పల వద్దకు వెళ్లి తేమశాతాన్ని చూశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలైనంత తొందరగా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. కేంద్రాలలో అవసరమైన కాంటాలు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పల్లెగడ్డ తండా కేంద్రానికి అవసరమైన యంత్రాలను ఎందుకు సమకూర్చలేదని జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణితో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైనవన్నీ వెంటనే పంపించాలని ఆదేశించారు. మద్దూరు మండలంలో మొత్తం ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుతం ఎన్ని ప్రారంభించారని కలెక్టర్ విచారించగా మండలం మొత్తానికి 18 కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ప్రస్తుతానికి 15 కేంద్రాలను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. మిగతా మూడు కేంద్రాలను కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఐకెపి, మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు సమన్వయం చేసుకుని కొనుగోలు కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. అనంతరం కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని ఓ ఇంటి వద్ద ఎన్యుమరేటర్స్ చేస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సర్వేలో ఏమైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. చిన్న కుటుంబాలకు 10 నిముషాలు, పెద్ద కుటుంబాలకు 20 నిమిషాల సమయం పడుతుందని అక్కడి ఎన్యుమరేటర్ కలెక్టర్ కు తెలిపారు. మద్దూరు మండలంలో ఎన్ని ఈ బీలు ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, మండల కేంద్రంలో 18, మండల మొత్తానికి 138 ఈ బీలు ఉన్నాయని ఎంపీవో తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం దేవరాజ్, ఎంపీడీవో నరసింహారెడ్డి ఐకెపి ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- సరైన నాణ్యత, తేమ ఉన్న వాటిని వెంటనే మిల్లులకు పంపించాలి
- 48గంటల్లోపే రైతులకు డబ్బులు చెల్లించాలి
- కోటకదిరలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్తః** వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.బుధవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోటకదిర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మన్యంకొండ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు.నాణ్యతా ప్రమాణాలు, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి 48గంటల్లో రైతులకు చెల్లింపులు చేయాలని పౌర సరఫరాల శాఖ డి. యం ను ఆదేశించారు.సన్న ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారి ని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు పౌర సరఫరాల సంస్థ డి. యం.ఇర్ఫాన్,జిల్లా సహకార అధికారి శంకరా చారి,సహకార అడిట్ అధికారి టైటస్ పాల్ ఉన్నారు.

**సర్వే పరిశీలన..**

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన కలెక్టర్ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ 42 వ వార్డ్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే(సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే)ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్యూ మరేటర్ సర్వే చేస్తున్న తీరును,వివరాలు నమోదు ఏ విధంగా చేస్తున్నారు.ఒక కుటుంబం కు ఎంత సమయం తీసుకుంటున్నారు తదితర విషయాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే వివరాలు నమోదు లో జాగ్రత్తగా కోడ్ లు,వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రూప్- 3కి ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 33 కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు
- పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు 9,478
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త:** బుధవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిఇఓ గోవిందరాజులుతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 9,478 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్ష రాస్తున్నారని, వీరి కోసం జిల్లాలో 33 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం 03 కేంద్రాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 9,478 మంది అభ్యర్థులలో 5453 మంది పురుషులు, 4025 మహిళా అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారనీ గ్రూప్-3 పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష నిర్వహణ కొరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టామని వివరించారు.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు.

# ఏకో పార్కు సుందరీకరించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నవంబరు 13 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు. బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం, ఉదయం నడకకు ఉపయోగపడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారికి సూచించారు. సైక్లింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోడు పట్టాల సమస్యలు ఏమున్నాయి అని ఆరా తీయగా పోడు పట్టాలకు గత సంవత్సరం 3,214 దరఖాస్తులు చేసుకోగా ఎఫ్.ఆర్.సి ద్వారా 676 దరఖాస్తులు ఆమోదించి - మిగతా4లో..

## వెల్దండ బీసీ బాలుర హాస్టల్ అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక నిధులు

**- సమస్యలపై రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృందం సిఫార్సుకు కలెక్టర్ ఒకే**

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**వెల్దండ,నవంబరు 13 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండమండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులతో సమస్యలు పరిష్కరించేం దుకు ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర ఫుడ్ కమిష న్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వెల్దండలో విలేకరులతో మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజక వర్గం లో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృం దం విస్తృత పర్యటన సందర్భంగా కలెక్టర్‌కు చేసిన సిఫార్సు మేరకు వెల్దండ బీసీ బాలుర హాస్టల్లో డ్రైనేజీపై స్లాబ్, మరుగుదొడ్ల నిర్మాణం, భవనం మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.అందుకు సంబంధించి కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా అంగన్ వాడి కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ పెంచనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆహార భద్రత చట్టం సమర్థవంతంగా అమలు చేయాలన్నదే కమిషన్ లక్ష్యమన్నారు.

## విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి


**కల్వకుర్తి, నవంబరు 13 ప్రభాతవార్త:** కస్తూ ర్బా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థిని లకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాల ని మండల విద్యాధికారి శంకర్ నాయక్ సూచించారు. బుధవారం ఆయన కల్వ కుర్తిలోని కస్తూర్బా విద్యాలయాన్ని ఆయ న సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన పాఠశాలలో విద్యార్థినులకు అందు తున్న వసతులతో పాటు వటశాలను పరి శీలించారు. కస్తూర్బా పాఠశాలలో విద్యా ర్థినులకు ప్రిన్సిపాల్ రమాదేవి అందిస్తు న్న వసతులను, బోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా విద్యార్థినులతో మాట్లాడి వారికి అంది స్తున్న విద్యాబోధన విధానాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థినులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో ఉండి వారి యొక్క సమగ్ర వికాసానికి చేయూత నివ్వాలన్నారు. అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓ రమాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించాలి

**-ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి జి.వెంకటరమణ**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త:**ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్స రం మరియు ఫెయిల్ అయిన అన్ని గ్రూపుల సాధారణ విద్యార్థులు మరియు వృత్తి విద్యా కోర్సులలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు మార్చ్ 2025లో జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఈ నెల నవంబర్ 26 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు సంబంధిత జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఫీజు చెల్లించాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి జి.వెంకటరమణ తెలిపారు. రూ.100ల అపరాధ రుసుముతో డిసెంబర్ 4 వరకు, రూ.500ల జరిమానాతో డిసెంబర్ 11 వరకు, రూ.1000ల జరిమానాతో డిసెంబర్ 18 వరకు, రూ.2000ల జరిమానాతో డిసెంబర్ 27 వరకు విద్యార్థులు ఫీజు చెల్లించగలరని నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి. వెంకటరమణ తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఫీజుతోపాటు కావలసిన దృవపత్రాలు అందజేయాలని ఆయన సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**

**కొత్తకోట నవంబరు 13 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు సూదన్ రెడ్డి సూచన మేరకు వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యతితులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాం త్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు లు హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను కొ నుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, మాజీ సర్పంచ్ సుమిత్ర పెంటయ్య,ఎం హరినాథరావు ,పట్నం పురుషోత్తం, భగవంత్ రెడ్డి ,ఎరుకలి రాములు,అంజలన్న, ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, డైమాండ్ వెంకటేష్,బుచ్చాన్న, అబ్దుల్లా,చింటు,సుధీర్ రెడ్డి, మేపాల్ రెడ్డి,ఈడిగి మన్నెం, జానమ్మ,చెన్నమ్మ,ఈదమ్మ, పద్మమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

## ఓపెన్ కరాటే పోటీలలో పెబ్బేర్ మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పెబ్బేరు నవంబరు 13 ప్రభాతవార్త :**పెబ్బేరు పట్టణానికి మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు హైద రాబాద్ కూకట్‌పల్లిలో నిర్వహించినటువంటి 5వ నేషనల్ ఓపెన్ కరాటే కుంపు టైక్వాండో ఛాంపి యన్షిప్ 2024 లో మాస్ట ర్ మైండ్ స్కూల్ విద్యా ర్థులు వివిధ ఈవెంట్లలో పాల్గొని ప్రథమ ,ద్వితీయ బహుమతులు కైవాసం చేసుకున్నారు. ఈ పోటీల లో గెలుపొందినటు వంటి విద్యార్థులను మాస్టర్ మైం డ్ స్కూల్ కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య రంగారెడ్డి,శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ భరత్ కుమా ర్‌రెడ్డి వీరిని సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జి జోషిక 1వ, వెపన్ మేఘన 2వ, వెపన్ తశ్విన్ 1వ,దేవాన్ష్ 1వ, గౌతమ్ 1వ ఫ్రైస్ స్పారింగ్ జస్విత్ 3వ ప్రైస్ కథాస్ విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామం చాలా అవసరమని వారు తెలిపారు. కార్యక్రమంలో పి ఈ టి దామోదర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ లావణ్య

## కరివెన పాఠశాలల్ని సందర్శించిన ఏఎంఓ

**- వచ్చే నెల 4న జరిగే న్యాస్ దేశవాప్త పరీక్షకు విద్యార్థుల్ని సన్నద్ధం చేయాలని సూచన**

**భూత్పూర్,నవంబరు 13,ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ అకాడెమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) దుంకుడు శ్రీనివాస్ బుధవారం భూత్పూర్ మండలం కరివెన గ్రామంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.డిసెంబర్ 4వ తేది దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేషనల్ అచ్యూవ్‌మెంట్ సర్వే(న్యాస్)లో భాగంగా పరీక్షకు విద్యార్థుల్ని సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి,మాధ్యమిక,ఉన్నత స్థాయిల్లో 6,9తరగతులు చదివే విద్యార్థులకు న్యాస్‌లో పాల్గొనేందుకు ఆయా పాఠశాలల్లో మూడు దశలలో ప్రేరేపణ పరీక్షలు నిర్వహించిన నేపథ్యంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ కరివెన ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు తగు సూచనలిచ్చారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రజ్ఞాస్థాయి,ప్రతిభను గుర్తించేందుకు ఈ న్యాస్ ద్వారా తెలుసుకోవచ్చని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కరివెన జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మాలినిదేవి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు డు కృష్ణయ్య,క్లస్టర్ హెడ్మాస్టర్ లావణ్య,క్లస్టర్ సీఆర్‌పి ఇక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎన్ఎస్ఎస్ ద్వారా భిన్నత్వంలో ఏకత్వం
- యువత సామాజిక బాధ్యత కలిగి ఉండాలి
- పీయూ ఒరియంటేషన్ ప్రోగ్రాంలో వీసీ ఆచార్య శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్త:** యువత చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పీయూ వీసీ ఆచార్య శ్రీనివాస్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో డిగ్రీ , పీజీ మొదటి సంవత్సర విద్యార్థులకు జాతీయ సేవా పథకంపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీయూ ఉపకులపతి ఆచార్య శ్రీని వాస్ హాజరై మాట్లాడుతూ జాతీయ సేవా పథకం భారతదేశంలో విద్యార్థుల కోసం రూపొందించబడిన ఒక స్వచ్ఛంద సేవా ప్రణాళిక అని, విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా, సేవలో భాగ స్వాములైన వారికి మానవీయ విలువలు నేర్పి, సమాజం పట్ల బాధ్యతను పెంచి, ఆత్మవిశ్వాసాన్ని, సేవా దృక్పథాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్ కార్యకర్తగా ఉన్న విద్యార్థి సామాజిక కార్యకర్తగా, సమర్థవంతమైన నిర్వాహకునిగా, నాయకునిగా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా, ఆత్మ స్థైర్యంతో ఎలాంటి గడ్డు పరిస్థితులనైనా ఎదుర్కొనే విధంగా తయా రవుతారన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు, సామాజిక బాధ్యత కలిగి ఉండి,సమాజంలో ఉన్న మానసిక రుగ్మతలన్నిటిని రూపుమాపాలని, సమసమాజ నిర్మాతలు కావాలని, ఈ పథకం ద్వారా భారతదేశంలోని భిన్న సంస్క ృతులను గౌరవించే సాంప్రదాయ అలవడుతుందని, భిన్నత్వంలో ఏకత్వం అలవడు తుందన్నారు. ముఖ్య వక్త డా.శ్రీనాథచారి మాట్లాడుతూ చదువు సంపద సృష్టించి, సంస్కారం నేర్పాలని, యువత ఒక మంచి లక్ష్యం కోసం పని చెయ్యాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ డా భూమయ్య మాట్లాడుతూ జాతీయ సేవ పథకం 1969 లో కేంద్ర యువజన శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారాని, కొఠారి కమిషన్ సూచన మేరకు యూనివర్సిటీ స్థాయి లో ఎన్ ఎస్ ఎస్ ఉండాలని ప్రతిపాదించ్చిందని, దీని ద్వారా నాయకత్వలక్షణాలు అలవడి ఎంపీలు, ఎమ్మెలేలు అయ్యారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ, ప్రిన్సిపాల్స్ డాక్టర్ చంద్ర కిరణ్, డాక్టర్ నూర్జహాన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ అర్జున్ కుమార్ డాక్టర్ డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ చిన్నా దేవి డాక్టర్ ఈశ్వర్, జ్ఞానేశ్వర్, ,సుహాసిని, సదా శివయ్య, జగన్ మోహన్,బోధనేతర సిబ్బంది,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఈ సీజన్ నుండే రైతులకు రూ. 500ల బోనస్.. రెండు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు**

**బిజినేపల్లి,నవంబరు 13 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. లట్టుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి బుధవారం ప్రారంభిం చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షే మంకోసం ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అవుతుందన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెం దేలా తమప్రభుత్వం మద్దతు ధర,రైతు భరోసా ఇస్తుందన్నారు. రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతుల నుంచి ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలుచేస్తుందన్నారు.ఈసీజన్ నుండే సన్న వడ్లకు రూ. 500ల బోనస్ ఇస్తామని, ఏ గ్రేడ్ రకం రూ.2320, సన్న వడ్లకు రూ.2820 మద్దతుధర పొందాలని,ధాన్యం విక్రయించిన 48గంటల్లోనే రైతులఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. కాంగ్రె స్ ప్రజాప్రభుత్వం,రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వమని తెలిపారు.గతప్రభుత్వం మాదిరిగా తాలు పేరుతో ధాన్యంలో కోతలు పెట్టొద్దని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తి పాదర్శకంగా నిర్వహించాలని గన్నీ బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమూచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.నాడు ప్రతిపక్షంలో కల్లాలకు కాంగ్రెస్ పేరుతో రైతుల కష్టాలను స్వయంగా చూసి రైతులెవరు ఇబ్బందులు పడ వద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలుకేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు.రైతులతోపాటు అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవం త్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాలరాజుగౌడ్, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి,మాజీసర్పంచ్‌లు గంగనమోని తిరుపతయ్య,అమృత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు చంద్రగౌడ్, రామ్‌చందర్, శ్రీనివాస్‌రెడ్డి, జియాజి, శ్రీనివాసులు, మహేష్ యాదయ్య,కళ్యాణి,మన్యంరెడ్డి,వెంకట్‌స్వామి,ప్రేమ్‌నాయక్,కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రంలో రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

## పట్నం నరెందర్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికం

**మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**

**మక్తల్ టౌన్,నవంబరు 13 ప్రభాతవార్త :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికమని మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందు నుంచి కూడా లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల, హకీమ్ పేట గ్రామస్తులు వ్యతిరేకం వ్యక్తం చేస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. అందులో భాగంగా ఆయా గ్రామాల రైతులు నాలుగు నెలలుగా నిద్రాహారాలు మాని స్వచ్ఛందంగా ధర్నాలు, ఆందోళనలు వంటి నిరసన కార్యక్ర మాలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని అన్నారు. ఆయా సందర్భాల్లో ఒక ప్రజా ప్రతినిధిగా ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా పట్నం నరెందర్‌రెడ్డి రైతులకు మద్దతు తెలిపి సంఘీ భావం కూడా తెలపడం జరిగిందని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు,ఆప్రాంత మాజీ ఎమ్మెల్యే అయిన పట్నం నరెంద ర్‌రెడ్డికి ఆ ప్రాంత వాసులు తమ సమస్యలను ఫోన్‌లో తెలియజేస్తుంటారని వచ్చే ఎన్నికల్లో తమకు ప్రధాన ప్రత్యర్థిగా నరెందర్‌రెడ్డి పోటీ లో ఉండకూడదనే ఉద్దేశంతోనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. కొడంగల్ నియో జకవర్గం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వమే దగ్గర ఉండి అధికారులతో ఒత్తిడి చేయించి రైతుల నుంచి బలవం తంగా భూములు ఇప్పించేందుకు ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నరసింహగౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, మాగనూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ యాదవ్, శివారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## గద్వాల శివారు భూమి రిజిస్ట్రేషన్‌లో అక్రమాలు

**జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు**

**గద్వాల నవంబరు 13 ప్రభాతవార్త :** గద్వాల శివారులోని సర్వె నం 968/1లో రిజిస్ట్రేషన్‌లో అక్రమాలు జరిగినాయని బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఎ.చంద్రశేఖర్,రఘుపతిరెడ్డి, టి.రామాంజనేయులు ఫిర్యా దు చేసినట్లు వారు తెలిపారు.మేము ముగ్గురము కలిసి దౌదర్ పల్లి గ్రామానికి చెందిన యం.డి మహమ్మద్ వద్ద గద్వాలమండల శివారు లో సర్వేనెం 968/1లో 500ఎకరాల భూమి ని ఖరీదు చేసినట్లు తె లిపారు.రిజిష్టర్ దస్తావేజు నెం.20174/2019, తేది.15-11-2014 కొనుగోలు చేసినాము అని కొనుగోలు దారులు ఎ. చంద్రశేఖర్, రఘు పతిరెడ్డి, రామాంజనేయులు తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. భూమిని కొనుగోలు చేసే ముందు మేము రిజిస్టర్ ఆఫీసు నందు ఇసి చూసుకొనగా సర్వేనెం. 968/1లో 5-00 ఎకరాలు భూమి వున్నదన్నారు. రిజిస్టర్ ప్రకారము మేము తహశీల్దార్ ఆఫీసు నందు మాపేర్ల మీద 5-00 ఎ మోటేషన్ కొరకు వెళ్ళగా సర్వేనెం.968/1 లో రెవెన్యూ రికార్డు ప్రకారము ఎ.2-13 గుం టలు మాత్రమే ఉందన్నారు. మిగతా ఎ.2-27 గుంటలు మాకు రిజిస్టర్ కాకముందే ప్రభుత్వము బలహీన పరాం ప్లాట్ల కోసం ప్రభుత్వము వారు కొనుగోలు చేసినారు తెలిపారు.ఇట్టి భూమికి ప్రభుత్వమువారు యండి మహమ్మద్ కు డబ్బులు చెల్లించినారు. ప్రభుత్వము ను కూడా మొహమ్మద్ మోసం చేయడం జరిగిందన్నారు. ఆరోజు అవార్డు అయిన భూమి ఎ.2-27 గుంటలు రెవెన్యూ రికార్డులలో తొలగించ నందున తేది. 15-11-2019 నాడు మేము రిజిస్టర్ చేసుకునేటప్పుడు ఇ.సి. నందు 5-00 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ విషయము యం. మహమ్మద్ తెలిసి కూడ ప్రభుత్వం నుండి డబ్బులు తీసుకొని కూడ మమ్ములను మోసము చేశాడు అన్నారు. కుట్రపూరితముగా మాకు 5-00ఎకరాల భూమిని మాకు రిజిస్టర్ చేసినాడని తెలిపారు. అయితే మేము వెళ్ళి అడుగగా రకరకాల కారణాలు చెప్పి కాలయాపన చేసినాడని తెలిపారు.దీనిపై విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కోరారు.డబుల్ రిజిస్ట్రేషన్తో మోసం చేసిన వ్యక్తి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. రిజిస్టర్ ప్రకారం ఆ ఐదు ఎకరాలను తహసీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్ కోసం వెళ్లగా రెవెన్యూ రికార్డు ప్రకారం కేవలం 2-13 ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. మిగతా 2-27 ఎకరాలు తమకు రిజిస్టర్ కాకముందేప్రభుత్వం బలహీన వర్గాల కోసం కొనుగోలు చేసినట్లు వారు చెప్పారు. విషయం తెలిసి కూడా మొహమ్మద్ తమను మోసగించారని ఆరోపించారు. మిగిలిన 2-13 ఎకరాల్లోనూ 1-22 ఎకరాల భూమిని మహ్మద్ తన కుమారుడు నవీద్ పై ఈ నెల 6న గిఫ్ట్ డీడ్ కింద రిజిస్టర్ చేసినట్లు వాపోయారు. ఇలా డబుల్ రిజిస్ట్రేషన్లతో తమను మోసం చేసిన మహ్మద్, నవీద్లపై క్రిమినల్ కేసులనమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టరేట్ కార్యా లయంలో వారు అధికారులకు వినతిపత్రం అందించారు.



డబుల్ రిజిస్ట్రేషన్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు

## పెండింగ్ స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి**

**కల్వకుర్తి, నవంబరు 13 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయా లని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. స్కాలర్‌షిప్ రియంబ ర్స్‌మెంట్ మీద ఆధారపడి ఎంతో మంది నిరుపేద విద్యార్థులు చదు వుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవ త్సరాల నుంచి రూ.8,600 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్,జిల్లా నాయకులు జమాలుద్దీన్, సాయిచరణ్,రెహమాన్, ఆఫ్రోజ్,చరణ్,భాను, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

## బాధిత కుటుంబానికి చెక్ అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ,నవంబరు 13 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని రాఘయపల్లి గ్రామానికి చెందిన శవ్వ అంజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందారు. పేద కుటుంబం కా వడంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.48వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ బాధితుడు అంజయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో కొండల్ యాద వ్, ఈదమయ్య, రామచంద్రి తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి**

**కోయిల్‌కొండ, నవంబరు 13 ప్రభాతవార్త :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమని కొత్లాబాద్ మాజీ ఎంపిటిసి, జిల్లా టిఆర్ఎ స్ పార్టీ సీనియర్ నాయకుడు దాయపల్లి రాజిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. లగచర్ల దాడి సంఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి ప్రమేయం లేకున్నా కూడా ప్రభు త్వం అక్రమ అరెస్టు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అక్రమ అరెస్టులకు టిఆర్ఎస్ పార్టీ భయపడదు అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు రావడం ఖాయమన్నారు. కార్యక్ర మంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ నాగేంద్ర**



సర్వేను పరిశీలిస్తున్న డిఆర్డిఓ నాగేంద్ర

**పెబ్బేర్ నవంబరు 13 ప్రభాతవార్త :**పెబ్బేరు మండలంలో గు మ్మడం గ్రామంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగం గా గుమ్మడం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇంటిం టి సర్వేను పరిశీలించడం జరిగినది. మండల నోడల్ ఆఫీసర్ పి నాగేంద్రం ఇంటి వద్ద జరుగుతున్న సర్వే ప్రొఫార్మాలను పరి శీలించడం జరిగింది. అదేవిధంగా ఎన్యుమరేటర్లతో సర్వే జ రుగుతున్న తీరును అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి ఎన్యుమరేటర్ రోజు 10కుటుంబాలను సర్వే చేయలి. మండ లంలో మొత్తం 8,705 కుటుంబాలు కలవు. 71మంది ఎన్యు మరేటర్స్ సర్వే చేస్తున్నారని ఇప్పటివరకు 2,599 కుటుంబా లు సర్వే చేయడం జరిగినది. బుధవారం నుంచి మండల నోడ ల్ ఆఫీసర్ పి నాగేంద్రం ,ఎంపీడీవో రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పియు వైస్ ఛాన్సలర్‌కు సన్మానం



పియు వైస్ ఛాన్సలను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్,నవంబరు 13 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు (డైరెక్టర్స్) అధ్యక్షులు గజల య్య,కార్యదర్శి రాములు,కోశాధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి, సభ్యు లు శ్రీనివాస్‌రావు, ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రా వు, వ్యాయామ ఉపాధ్యాయులు మొహ్మద్ ఇలియాస్ పాల మూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌ను సన్మానించారు.

## బాధితులకు ఫోన్లు అప్పగించిన ఎస్సై

**ఆత్మకూర్ నవంబరు 13 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల మదనాపూర్ మండల పరిధిలోని దంతనూరు గ్రామాలకు చెందిన కిరణ్ కుమార్ ఆనంద్ తదితరులు గత నెలలో ఆత్మకూర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఫోన్లు పడిపోయాయని ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా ఎస్సై నరేందర్ తెలిపారు. ఈ మేరకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఈఐఆర్ డేటా ఆధారంగా ఫోన్లను ట్రేస్ చేయడంతో ఎట్టకేలకు ఫోన్లు స్వాధీన పరచుకుని బుధవారం రోజు కిరణ్ కుమార్ ఆనందలకు ఫోన్లను అప్పగించినట్లుగా ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సెల్ ఫోన్లు పోగొట్టుగా పోయిన పక్షంలో సత్వరమే పోలీసులను సంప్రదించి సత్వర న్యాయం పొందవలసిందిగా ఆయన సూచించారు.

## రైతుకు సకాలంలో డబ్బులు చెల్లించాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**కొత్తకోట నవంబరు 13 ప్రభాతవార్త:** వరి అమ్మిన రైతుకు సకాలంలో డబ్బులు అకౌంటుకు జమ చేయాలని పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ అన్నారు. బుధవారం పౌర సం ఫరాల శాఖ డైరెక్టర్ వి.ఎస్.ఎన్. వి. ప్రసాద్ వనపర్తి జిల్లాను ఆకస్మికంగా సందర్శించి మదనాపూర్‌లోని ఐ.కే.పి వరి కొనుగోలు కేంద్రాన్ని, తిర్మలయపల్లి, కొత్తకోటలో పి.ఏ.సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రా లను అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు.ఇప్పటివరకు కొనుగోలు చేసిన రైతుకు డబ్బు లు వారి ఖాతాలో జమ అయినాయా అని ఆరా తీయ గా డబ్బులు జమ చేయడం జరిగిందని నిర్వాహకులు సమాధానం ఇచ్చారు. ఒక రైతు ఫోన్ నెంబర్ ఇవ్వండి అని అడిగి డైరెక్టర్ నేరుగా రైతుతో ఫోన్‌లో మాట్లాడారు. అమ్మిన ధాన్యానికి త్వరగానే డబ్బులు జమ అయ్యాయి అని రైతు సమాధానం ఇవ్వడంతో డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సుగురు గోదామును సందర్శించి ధాన్యం నిల్వకు ఉన్న అవకాశాలు, నిల్వలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, బిచుపల్లి, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రంథాలయం చైర్మన్‌ను పరామర్శించిన బీజేపీ తాలూకా కన్వీనర్ రామంజ నేయులు

**గద్వాల నవంబరు 13 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు జంబు రామన్ గౌడ్ ను మున్సిపల్ కౌన్సిలర్, బీజేపీ తాలూకా కన్వీనర్ రామాంజనేయులు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

◆ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్

**వనపర్తి టౌన్ నవంబరు13 ప్రభాత వార్త:** నేటి 14 నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా వివిధ రకాల కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు, గ్రంథాలయ వారోత్సవాలను విజయ వంతం చేయాలనీ బుధవారం ఒక ప్రకటనలో గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 19 వరకు దేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బాలల దినోత్సవం, 19న భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జన్మదిన పురస్కరించుకొని వనపర్తి జిల్లా గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయాల పట్లసామాన్య ప్రజలకు, విద్యార్థులకు, మేధావులకు గ్రంథాలయాలు, పుస్తకాల అవగాహన కలిగించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని గోవర్ధన్ సాగర్ అన్నారు. గ్రంథాల యం వనపర్తి శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే పోటీలకు జిల్లాలోని విద్యా వంతులు మేధావులు వివిధ పాఠశాలలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలోహాజరుకావాలని ఆయనపిలుపునిచ్చారు.గ్రంథాలయాల్లో సమాజానికి ఉపయోగపడే అన్ని రకాలపుస్తకాలు కథలు, రచనలు కవిత్వాలతో పాటుఅన్ని రకాల మేధాశక్తిని పెంచే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ రకాల దిన పత్రికలతో విద్యావంతులకు మేధావులకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని గ్రంథాలయం చైర్మన్ గోవర్ధన్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## తరుణ్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

◆ టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నర్సింహులు




**నారాయణపేట టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :** కరెంట్ షాక్ తగిలి ప్రమాదంలో చనిపోయిన జూలూరు పాడు మండలం చింతల్ తండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామపంచా యతీ మల్టీపర్పస్ వర్కర్ తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం దామర గిద్ద మండల కేంద్రంలో పంచాయతీ వర్కర్ల ఆధ్వర్యంలో తరుణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా, మల్టీపర్పస్ వర్కర్లకు ఇష్టం వచ్చిన విధంగా పనులు చెప్పటం మూలంగా, కరెంటు స్తంభానికి బల్బును అమర్చే సమయంలో చెట్టుకొమ్మను నరుకుతూ కరెంట్ షాక్ తగలడంతో ప్రమాదవశాత్తు తరుణ్ చనిపోయాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుం బానికి గ్రామపంచాయతీ వర్కర్స్‌కు పదిలక్షల ఇన్సూరెన్స్ తో పాటు, రూ.25 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల మొండి వైఖరితో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని,నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచా యతీ కార్మికులకు మేలు చేసేందుకు కృషి చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడుబానోత్ తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వంఆదుకోకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ప్రమాదానికి కారుకులైన అధికారులపై చట్టపరంగా చర్యలుతీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లప్ప,థామస్, వెంకటప్ప, రవి,రాకేష్, బాలప్ప,వెంకటప్ప పాల్గొన్నారు.

## కాళోజీకి ఘన నివాళి



**జడ్చర్ల, నవంబరు13, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని సంస్కార భారతి ఆధ్వర్యంలో అనురాగిణి నిలయం లో మహాకవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. మహాకవి గురించి సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ విద్యార్థులకు వివరించాడు. ప్రజల గొడవనే తన గొడవగా భావించి భారతదేశము అత్యున్నత పౌరపురస్కార్ పద్మ భూషణ్ అవార్డు పొందాడని కొనియా డారు. తెలంగాణ భాషా సాహిత్య రంగంలో విశిష్టకృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయిలో కాళోజీ నారాయణ రావు సాహిత్య పురస్కారం ప్రధానోత్సవం చేస్తున్నట్లు తెలిపారు.

## లోకుర్తి విద్యుత్ కేంద్రం పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త:** 33/11 కే. వి. కానుకూర్తి లైన్ మరమ్మతు పనులు కారణంగా గురువారం దామరగిద్ద మండలం 33/11 కే.వి. లోకుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని ఆశన్‌పల్లి, చాకలోన్‌పల్లి, పిడెంపల్లి, కండెన్ పల్లి, లోకూర్తి గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుం దని దామరగిద్ద మండల విద్యుత్ అధికారి అనిల్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరా యానికి సహకరించాలని కోరారు.

## భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ కే సీతారామారావు



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట ఎత్తిపోతల పథకం సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణలను వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నీటి పారుదల రెవెన్యూ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులపై సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూర్,చారగొండ,తాడూరు, తెల్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న ప్యాకేజీలు 27వ, 28వ, 29వ, 30వలో గల 143 ఎకరాల భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణను రెవెన్యూ అధికారులు, సాగునీటి ప్రాజెక్టుల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు అందవలసిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఎస్‌సీ సత్యనారాయణరెడ్డి, ఈఈలు,డీఈలు,ఆర్డీవోలు, తహసీల్దార్లు, కేఎల్ఐ డిటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

■ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటను ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలని,దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన కేంద్రాలలో విక్రయించాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఇంటి దగ్గరే ఒట్టిగా ఆరబెట్టుకున్న తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, దాని ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరలతో పాటు రూ.500 రూపాయలు బోనస్ కూడా రైతులు పొందవచ్చని తెలిపారు. గ్రామాలలో రైతులను మోసం చేయడానికి దళార్లు అనేక ప్రయత్నాలు చేస్తారని, రైతులు వారి మాయమాటలను నమ్మవద్దని ప్రతి ఒక రైతు పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఖాజా బాబా, కోటయ్య, నరసింహారెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

◆ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి ◆ వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్



రాజీవ్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపి కార్యకర్తలు, విద్యార్థులు

**వనపర్తి టౌన్ నవంబరు 13 ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి ప్రియ కుటుంబానికి న్యాయం చేయాలనీ, విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ వనపర్తి జిల్లా కన్వీనర్ సాతార్ల అర్జున్ అన్నారు. బుధవారం అచల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ సాతార్ల అర్జున్ మాట్లాడుతూ.. ట్రిపుల్ ఐటీ బాసరలో పియుసి రెండవ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ అనే విద్యార్థిని ఆత్మహత్యపై ఎన్నో అనుమానాలు ఉన్నాయనీ అన్నారు.స్వాతి ప్రియ ఆత్మహత్యపై నిరసన తెలియజేయడానికి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేయండని సిఎస్ఓ రాకేష్ సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారని ఆరోపించారు. సెక్యూరిటీ సిబ్బంది విచక్షణ రహితంగా సాయికుమార్ అనే కార్యకర్త తలపై ఇనుపరాడుతో బలంగా దాడి చేయడంతో తలపగిలి, మెదడులో రక్తస్రావమై నిజామాబాద్ ఏరియా ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలిపారు. ఎనిమిది మంది కార్యకర్తలు తీవ్రంగా గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా ఇప్పటికి వాళ్ళపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థుల ఆత్మహత్యలకు, ఏబీవీపీ కార్యకర్తలపై దాడులకు కారణమైన సిఎస్ఓ రాకేష్ ను సెక్యూరిటీ ఏజెన్సీని వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించి, సిఎస్ఓ రాకేష్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోని యెడల ఏబీవీపీ వేలాది మంది విద్యార్థులతో బాసర ట్రిపుల్ ఐటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోయిన కూడా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పట్టించుకోలేదని అని ఆరోపించారు.బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు బాధ్యత వహించి విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యార్థి నాయకులపై దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ, నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఓమేష్, బంటి, గణేష్, చరణ్, శంకర్, సాయి, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

■ జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా విద్యాధికారి

**నారాయణపేట టౌన్, నవంబరు13 ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాగృతి వారి ఆధ్వర్యంలో డివైఎస్ఓ పర్యవేక్షణలో పేట మినీ స్టేడియం క్రికెట్ పోటీలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా క్రీడల శాఖ అధికారి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటలను సమానంగా స్వీకరించాలన్నారు. చదువుతో బాటు క్రీడల్లోను రాణించాలన్నారు. గ్రామస్థాయి క్రీడలకే పరిమితం కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. టోర్నమెంట్ లో మొదటి మ్యాచ్ గ్రౌండ్‌హైస్కూల్ మరియు హంసవాహిని హై స్కూల్ మధ్య హోరా హోరీగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో రవికుమార్ గౌడ్ గ్రౌండ్‌హై స్కూల్ ప్రిన్సిపల్, జాగృతి టీం సభ్యులు, వివిధ పాఠశాలల పిఈటిలు, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బిజెపిని పటిష్టం చేద్దాం

**నారాయణపేట టౌన్,నవంబరు 13 ప్రభాతవార్త :** మండలంలోని బిజెపిని పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ. వెంకట్‌రాములు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న అధ్యక్షతన జరిగిన సంస్థాగత కార్యశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ సభ్యత్వం మరింత పెంచాలని కోరారు. అలాగే ఈ నెలలో జరిగేపార్టీ సంస్థాగత ఎన్నికల్లో పార్టీకోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. దాంతో పార్టీని మరింత పటిష్టం చేసి స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, గణప, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రాములు


## క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి



రాకేష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగోడ్ల రాజు

**లింగాల, నవంబరు 13 ప్రభాతవార్త:** భవిష్యత్తులో ఇంకా చెస్ క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగోడ్ల రాజు అన్నారు. మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన చంద్ర గౌడ్ కుమారుడైన రాకేష్ గౌడ్ రాష్ట్రస్థాయి చెస్ క్రీడల్లో ద్వితీయ స్థానంలో రాణించడంతో బుధవారం గ్రామంలో శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువకులు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. లింగాల మండలం అంబట్ పల్లి గ్రామా నికి చెందిన రాకేష్‌గౌడ్ చెస్ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగడానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. నల్లమల ప్రాంతానికి, తల్లిదండ్రులకు. పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మల్లయ్య, వినోద్ కుమార్, సాయి యాదవ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నారాయణపేట టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో బుధవారం సింగిల్‌విండో అధ్యక్షులు పుట్టి ఈదప్ప వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను అమ్ముకొనడంలో ఇబ్బందులు పడకుండా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రైవేటు షాపుల్లో విక్రయించి దళారుల చేతుల్లో నష్టపోకుండా ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా యువనాయకుడు అభిలాష్,మాజీ సర్పంచ్ తిప్పన్న, ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్ మండల నాయ కులు, బాల్‌రెడ్డి, గవినోళ్ల లక్ష్మణప్ప, నర్సి ములు, వెంకటప్ప, ఊర బాయి వెంకటప్ప,అంజప్పతో బాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎంపి అరుణ అరెస్టు అప్రజాస్వామికం

◆ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్

**నారాయణపేట టౌన్,నవంబరు 13 ప్రభాతవార్త:** పాలమూరు ఎంపి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణను బుధవారం లగచర్ల వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయపార్టీ ఉపాధ్యక్షుడు, ఎంపిగా తన పార్లమెంట్ పరిధిలో పర్యటించేందుకు వెళుతుంటే ఏ అధికారంతో అరెస్టు చేస్తారని ప్రశ్నించారు.దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నియంతృత్వ పాలనచాలా రోజులు సాగదని దీని మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## నేటి ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నారాయణపేట టౌన్, నవంబరు13 ప్రభాతవార్త:** ఇండియన్ మెడికల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐయంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై మల్లికార్జున్, కార్యదర్శి డాక్టర్ ప్రసాద్ శెట్టి, కోశాధికారి డాక్టర్ గీత,తెలిపారు.శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి పొందిన మోడల్ స్కూల్

**పెబ్బేర్ నవంబరు13 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో మోడల్ స్కూల్ విద్యార్థులు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లిలో జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపున అండర్ 17 బాలుర విభాగంలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులు శ్రీకాంత్, అండర్ 14 విభాగంలో పరుశురాముడు పొందడం జరిగింది. వీరిని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్, ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



శాంతమ్మ భౌతికయానికి నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

**ఇటిక్యాల,నవంబరు 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీకి చెందిన వడ్డె బీచుపల్లి మాతృమూర్తి వడ్డేశాంతమ్మ గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చెందినవడ్డే బిచుపల్లి మాతృమూర్తి వడ్డే శాంతమ్మ గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ గద్వాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధ వారం మధ్యాహ్నంమృతి చెందింది. విషయం తెలుసుకొన్న ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంతమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట నాగరాజు, అల్లాబకాష్, ఉసేన్, జయన్న తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణపై సమావేశం

**లింగాల నవంబరు 13 ప్రభాతవార్త:** రేపు లింగాల మండల కేంద్రంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై శుక్రవారం సమావేశం ఉంటుందని బిజెపి మండలాధ్యక్షులు సలేశ్వరం తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి మండల రిటర్నింగ్‌అధికారి (జిల్లా ప్రధాన కార్యదర్శి) గంగిశెట్టి నాగరాజు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చ నాయకులు,కార్యదర్శులు మండలంలోని బిజెపి ముఖ్య కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు .

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**పెబ్బేర్ నవంబరు 13 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన ఎర్రవాటి ఎల్లమ్మ మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ నరసింహ నాయుడు ఈ విషయాన్ని వనపర్తి జిల్లా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే తుడిమేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఎర్రవాటి ఎల్లమ్మ దినకర్మ ఖర్చుల కొరకు 5000/ రూపాయల ఆర్థిక సహాయం మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు యుగేందర్‌రెడ్డి, పెబ్బేర్ కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సుగురు కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు రామలక్ష్మి ,అప్పరాల మన్యం, కొత్త సుగురు గ్రామ అధ్యక్షుడు గోవిందు, నాయకులుఎంరాముడు, ఉప్పరిస్వామి,స్వామి, ఆంజనేయులు, పరమేష్,మహేష్, రజిని బాబు,తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**ఇటిక్యాల నవంబరు13 ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన అర్హులైన మహిళ లబ్ధిదారులకు బుధవారం అల్లంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను లబ్ధిదారులకు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అలంపూర్, వడ్డేపల్లి, ఉండవెల్లి, రాజోలి,మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 98 మంది లబ్ధిదారుల కు రూ.98 లక్షల 11వేల 368 చెక్కులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

◆ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి
◆ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, వివిధ శాఖల అధికారులు

**నారాయణపేట టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త:** నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని ఛైర్మన్ సూచించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో 4200 మంది గ్రూప్3 పరీక్షలు వ్రాయనున్నారని, 13 పరీక్ష కేంద్రాలు, 13 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 4 గురు రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపర్డెంట్లు, 45 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించి అన్ని ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో రామచందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

■ బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ


పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిన దృశ్యాన్ని చూయిస్తున్న దృశ్యం

**తెలకపల్లి,నవంబరు 13 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను, నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు బుధవారం బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని కార్వంగ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన చిన్న చూపు చూపిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలోపై కప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్న ఇప్పటికీ జిల్లా విద్య అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు అంతా పేద, మధ్యతరగతి, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులే వీరు రైతుల పిల్లలు, కూలీల పిల్లలు, రెక్క ఆడితే డొక్కాడని పేదవిద్యార్థులు వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించడం ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో చేతులు దులిపి వేసుకున్నది. నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అయినా పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల ఆలోచించి ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వంస్పందించి కనీసం మైనర్ రిపేర్లు చేయించి విద్యార్థు లకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని ఆయన అన్నారు. లేని ఎడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు సాయిబాబు, నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



ఆత్మకూరులో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు నవంబరు 13 ప్రభాతవార్త :** సమాజంలో రక్త దానం చేసే ప్రతి మానవుడు తోటి మానవుడికి ప్రాణదానంతో చేసిన సమానమని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్‌యాదవ్, ఎస్ఐ నరేందర్ తదితరులు అన్నారు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివేకానంద స్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ రవికుమార్‌యాదవ్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యవర్ధన్‌రెడ్డి తదితరులు ప్రారంభించగా ఎన్.వి.రామన్ పాఠశాలల అధిపతి శ్రీధర్‌గౌడ్ రక్తదానం శిబిరం ఏర్పాటను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ సమాజంలో ప్రతిఒక్కరూ ఆరు నెలలకుఒకసారి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని తద్వారా తోటిపౌరుల ప్రాణాలను కాపాడిన కలిగినవారం అవుతామని వారు విజ్ఞప్తి చేశారు. స్వామి వివేకానంద ఆశయాలు సాధించేందుకు ప్రత్యేకించి యువత తమ వంతు ప్రయత్నాలు చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం నాయకులు దివాంజి ప్రభాకర్‌రావు సంతోష్ బాలు తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు రక్షణగా ఎల్ఐసి బీమా సంస్థ


ఎర్రవల్లి చౌరస్తాలో ఎల్ఐసి జీవిత బీమాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ఉద్యోగులు

**ఇటిక్యాల, నవంబరు 13 ప్రభాతవార్త:** పేద కుటుంబాలకు రక్షణగా ఎల్ఐసి సంస్థ పనిచేస్తుందని భారతదేశంలో ప్రజలకు నమ్మకంగా పనిచేస్తున్న ఏకైక సంస్థ ఎల్ఐసి అని గద్వాల్ ఎల్ఐసి బ్రాంచ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. బుధవారం సాయంత్రం ఎర్రవల్లి చౌరస్తాలో ఏజెంట్ మిత్రులు ఆఫీస్ స్టాఫ్ ఇతర బ్రాంచ్‌ల నుండి హాజరై కళా జాత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జీవిత భీమా సంస్థ రంగం గణనీయమైనదని స్వాతంత్రం అనంతరం జాతీయీకరణ చేయబడిన ఎల్ఐసి భీమా సౌకర్యం మారుమూల ప్రాంతాలకు చేరవేసి ఆ సంస్థ ద్వారా కుటుంబాలకు రక్షణగా నిలవడమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. హైదరాబాదు, సికింద్రాబాద్ డివిజన్ల నుండి ఎల్ఐసి సంస్థ ఉద్యోగులు కళాజాత బృందంగా ఏర్పడి హైదరాబాదు నుండి బెంగళూరు వరకు కళా జాత కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బంగిరంగారావు, ఉద్యోగస్తులు బషీర్, రాఘవేంద్ర, చైతన్య లక్ష్మీకాంత్, కిషోర్ కుమార్, చంద్రశేఖర్, రంగయ్య, శైలేష్, గద్వాల్ బ్రాంచ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు..

## కొనసాగుతున్న జోనల్ క్రీడలు

**లింగాల నవంబరు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల క్రీడా మైదానంలో 3వ రోజు 10వ జోనల్ క్రీడలు ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని 13 గురుకుల బాలుర పాఠశాల, కళాశాలకు చెందిన క్రీడాకారులు హోరాహోరీగా రసవత్తరంగా కొనసాగుతున్నాయి. 3 రోజు నిర్వహించిన 10వ జోనల్ క్రీడల్లో వివిధ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 17 లో 100మీ పరుగు పందెంలో మొదటి స్థానంలో మల్లేష్ జెపినగర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి, ద్వితీయ స్థానంలో యం.అరుణ్ అయిజ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్ది విజేతగా నిలిచారు. 100 మీ రిలె పరుగుపందెంలో జెపి నగర్, మదనపూర్ గురుకులాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందారు. బాల్ బాడ్మింటన్ లో ఇటిక్యాల, లింగాల చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. హైజంప్ లో దిల్షాన్, జెపినగర్, కిరణ్ కుమార్ బాలానగర్ చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అండర్ 19 లో 100మీ రిలె పరుగు పందెంలో లింగాల, జెపినగర్ చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ గెలుపొందారు. బాల్ బాడ్మింటన్‌లో ఇట్యికాల, లింగాల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో రాణించారు. హైజంప్‌లో కె.ఉదయ్ కిరణ్‌లింగాల గురుకుల పాఠశాల చెందిన విద్యార్ది ప్రథమ స్థానంలో నిలిచారు. జి.చరణ్ దేవరకద్ర గురుకులపాఠశాలకు చెందిన విద్యార్ది ద్వితీయ స్థానంలో గెలుపొందారు. అండర్ 14లో 100మీ పరుగు పందెంలో విశాల్ మదనపూర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్ది ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో రాంచరణ్ జెపి నగర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్ది గెలుపొందారు. అండర్ 19 వాలీబాల్ వీపనగండ్ల, బాలనగర్ చెందిన విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానంలో గెలుపొందారని ప్రిన్సిపాల్ బాలస్వామి, జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు.


జెపినగర్, గద్వాల క్రీడాకారులు తలపడుతున్న దృశ్యం

## గ్రూప్-3 పరీక్ష సజావుగా నిర్వహించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి నవంబరు 13 ప్రభాతవార్త:** నవంబర్, 17, 18 తేదీలలో నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలను వనపర్తి జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పి.మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8,312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు తో పాటుగా అన్ని పరీక్ష కేంద్రంలో సి.సి.టి.వి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పరీక్షకు ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ప్రతి సెంటరుకు డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినేషన్ సూపరింటెండెంట్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్‌చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్‌లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీతేజావత్ రామదాసు, ఇతరఅధికారులు వి.సి.లో పాల్గొన్నారు.

## జిల్లాలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : వనపర్తి జిల్లా కలెక్టర్


జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి నవంబరు 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో 2025 సంవత్సరంలో 19.58 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వచ్చె సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మంచి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. అన్ని శాఖలకు లక్ష్యాలను కేటాయిస్తూ మొక్కలు నాటే ముందు, నాటిన తర్వాత ఎలా ఉండేది అనేది ఫోటోలు తీయాల్సిందిగా సూచించారు. ప్రతి గ్రామం ముఖ ద్వారం, గ్రామ చివర రోడ్డుకు మంచి ఎత్తైన మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. అన్ని పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సెగ్రిగేశన్ షెడ్, ప్రభుత్వ భవనాలు, లే అవుట్ ప్లాట్లు, విద్యాలయాల్లో అవసరమైన మేరకు మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మహాగని, శ్రీగంధం వంటి మొక్కలు రైతులకు ఉచితంగా ఇచ్చే విధంగా వాటిని నర్సరీల్లో పెంచాలని సూచించారు. వనపర్తి పట్టణం లోనే లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఏకో పార్క్ లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ద్వారా మూడు లక్షల మొక్కలు నర్సరీ ద్వారా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పి. ఉమా దేవి, డి.పి. ఒ సురేష్, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల నవంబరు 13 ప్రభాతవార్త:** నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికిపరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుం డా చూడాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 8,570 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు హాజరుకావాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షాలలోకి అనుమతించకూడదని అన్నారు. హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు కచ్చితంగా తీసుకొని రావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

◆ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి నవంబరు13 ప్రభాతవార్త:** యువత గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా తమకు ఇష్టమైన రంగాల్లో రాణించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ, పీజీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ వారి నెహ్రూ యువ కేంద్రం, మై భారత్, నిస్వార్థ అర్గనైజేషన్ అధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్ నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌రావు పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతు న్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని తెలిపారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారివిచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలో వస్తున్న సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకు సాగుతుండగా మరికొందరు లక్ష్యం లేకుండా సరదాలు, సెల్‌ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని అన్నారు. యువత కి విద్య, ఉద్యోగ ఉపాధిలో పోలీసులు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుంది అని, విద్యార్థులతో మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ప్రతిజ్ఞా చేయించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అబ్కారి సీఐ వెంకట్ రెడ్డి, ఎన్వైకేస్ జిల్లా యువజన అధికారి కోటా నాయక్, ఎస్సై సునిత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె ఉమ, అధ్యాపకులు ధాంసింగ్ వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సునీత రాఘవేంద్ర, నాగలక్ష్మి, నిస్వార్థ అర్గనైజేషన్ వ్యవస్థాపకులు అరవింద్, సభ్యులు శరత్ కళ్యాణ్, కార్తీక్, మహేష్, ప్రవీణ్, భీమేశ్వర్, పవన్ కళ్యాణ్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## సీసీటీవీ ఏర్పాటుతో నేరాలు అదుపు


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై బి నరేష్

**తెలకపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నేరాలు అదుపు చేసేందుకు సత్వర సమాచార సేకరణకు సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిసివి టీవీ కెమెరాలు ఏర్పాటు విషయంపై స్థానిక రక్షకభట నిలయం ప్రాంగణంలో గ్రామ పెద్దలకు, ప్రజలకు, వ్యాపారులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించి నేరాలు నిరోధించడంలో పోలీసు శాఖ వారికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం




**నారాయణపేట టౌన్, నవంబరు13 ప్రభాతవార్త :** నారాయణపేట గీతా కార్మికుడు నారాయణ గౌడ్ ఆకస్మిక మరణం చెందిన విషయం కానా సంస్థకు సకిరోళ్ల శ్రీనివాస్ గౌడ్ తెలియజేయగా బుధవారం కానా సంస్థ సభ్యులు మధుబాబు గౌడ్, గణేష్ ,రాము వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం మృతుడి కూతురు స్వాతికి అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇప్పటికే కానా సంస్థ విద్యార్థులకు బీద కుటుంబాలకు కరోనా సమయంలో చాలా రకాలుగా ఆర్థిక, వసతి సహాయం అందిస్తున్నారని చనిపోయిన గీతా కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని సకిరోల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆర్థిక సాయం చేయడం పట్ల నారాయణపేట గీత కార్మికులు కానా సంస్థ సభ్యులు మధుబాబు గణేష్ ,రాము కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బీమ్ చందర్ గౌడ్, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్ నర్సింలుగౌడ్, సకిరుల సత్యనారాయణగౌడ్, వెంకట్ రాములు గౌడ్, భరత్ గౌడ్, అల్వార్ శ్రీను చందు గౌడ్ పాల్గొన్నారు.

## ఆ ట్రాక్టర్ ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి)

చేసిన ఆ అధికారి మాత్రం తనకు నచ్చినట్లే వ్యవహరిస్తూ తీర్మానంలో పేర్కొనబడిన ఆపరేటర్ పేర్లను రిజిస్టర్‌లో నమోదు చేయకుండా పాత ఆపరేటర్ పేరును కోనసాగించడం విడ్డురంగా మారింది. సదరు ఆ అధికారికి మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు ముక్తకంఠంతో చేసిన తీర్మానం అంటే లెక్కలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఆ అధికారికి కొందరు నాయకులు ఒత్తాసు పలుకుతున్నారనే ధీమాతోనే ఇలా వ్యవహారాలు కొనసాగుతున్నాయని బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఇలా ఉంటే మహిళ సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు అయిన తర్వాత ఒక లక్ష రూపాయలకు రూ.300 రూపాయలు వివోఏల ద్వారా వసూళ్లు చేసి మహిళా సంఘాల సభ్యులకు సర్వీసు చార్జ్ లెక్కలు చెప్పాల్సిన అవసరం ఉంది. కానీ సదరు ఆ అధికారి నిర్లక్ష్యం కారణంగా గడిచిన 4 సంవత్సరాలుగా ఏనాడు కూడా లెక్కలు చూపించిన పాపాన పోలేదు అనే చెప్పుకోవచ్చు. జరుగుతున్నా విషయాన్ని స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లిన కొందరు నాయకులు ఆ అధికారికి మద్దతు పలకడం, మరి కొందరు నాయకులు లబ్ధిదారులకు మద్దతు పలుకడంతో ఆ అధికారికి బలం చేకూరినట్లు కనిపిస్తుంది. నాయకుల పంతం విడిచి తీర్మానంలో పేర్కొన్న ఆపరేటర్ పేరును రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆ ట్రాక్టర్ వివరాలు, సర్వీస్ ఛార్జ్ లెక్కలు తెలిస్తే బాగుంటుందని మండల ప్రజలు వేచిచూస్తున్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

తావు లేకుండా నిర్ణీత కోడ్‌లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలన్నారు. ప్రతీ ఎన్యూమరేటర్ ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాహసిల్దార్ విష్ణువర్ధన్ రావు తదితరులు ఉన్నారు.

## ఏకో పార్కు సుందరీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కమిటీకి నివేదించగా 311 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించి 364 దరఖాస్తులు తిరస్కరించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన 2565 ఎఫ్.ఆర్.సి ద్వారా తిరస్కరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎలాటి దరఖాస్తులు పెండింగ్ లో లేవని అటవీ శాఖ అధికారి వివరించారు. వనపర్తి మండలంలోని దత్తయపల్లి నుండి ముందరి తాండా వరకు, అంజనగిరి తాండాకు సి.సి. రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించినట్లు తెలిపారు. కర్నే తాండా, దత్తయ పల్లి, దొంతికుంట తాండా పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి స్థలం విషయంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.